# కర్నూలు | నంద్యాల వార్త

21 మే 2025 బుధవారం పేజీలు 4


## నీటిని వృధాచేస్తే కొళాయి కనెక్షన్..కట్..!



**కర్నూలు మున్సిపల్, మే 20, ప్రభాతవార్త:** నగరంలో ఏవరైనా తాగునీటిని వృధాచేస్తే సంబంధిత గృహా, వాణిజ్య సముదాయాల కొళాయి కనెక్షన్ కట్ చేయాలని నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అధికారులను అదేశించారు. మంగళవారం ఆయన బాపూజీనగర్, పాత బస్టాండ్, సీ క్యాంపు రైతు బజార్ ప్రాంతాల్లో పర్యటించారు. బాపూజీనగర్ నందు డ్రైనేజీ కాల్వలో మురుగునీరు అధికంగా ఉండడంతో సీల్ట్ తొలగింపుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధింత ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యను పరిష్కరించాలని హెల్త్ అఫీసర్‌ను అదేశించారు. అదేప్రాంతంలో కొందరు తాగునీటిని వృధాచేస్తుండడాన్ని గమనించిన కమిషనర్ స్థానిక ప్రజలకు నీటిని సక్రమంగా వాడుకోవాలని అవశ్యకతను వివరించారు. ఏవరైతే నిర్లక్ష్యంగా వ్యవహారిస్తు తాగునీటికి వృధాచేస్తారో అట్టివారి కొళాయి కనెక్షన్ కట్‌చేయాలని అధికారులను అదేశించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా పకడ్బంది చర్యలు తీసుకున్నామని అయితే కొంతమంది విలువైన తాగునీటిని రోడ్లు కడగడానికి వాహనాలు కడగడానికి వాడుతూ తాగునీటిని దుర్వినియోగం చేయడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డా. విశ్వేశ్వర్‌రెడ్డి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తనిఖీదారులు వలి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం జలాశయంను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం



**శ్రీశైలంప్రాజెక్టు, మే20, ప్రభాతవార్త** శ్రీశైలం జలాశయంను పరిశీలించేందుకు మంగళవారం నాడు పూణే నుండి సి.డబ్యూ.పి.ఆర్. ఎస్.కు చెందిన హను మాన్ రఫాయ్, సన్‌జయ్ అబురిల్, మహేశ్వర్‌సింగ్ బిస్తా, జి.డి. నాయుడు, సునిల్ జైపాల్ అను 6 మంది శాస్త్రవేత్తల బృందం డ్యాం వద్దకు చేరుకున్నారు. వీరికి శ్రీశైలం డ్యాం ఎస్.ఈ శ్రీరామచంద్రమూర్తి స్వాగతం పలికారు. తదుపరి బృందం సభ్యులు డ్యాం వ్యూపాయింటు వద్ద పవర్ పాయింటు ప్రజేంటేషన్ ద్వారా వివరాలను అడిగితెలుసున్నారు. తదుపరి డ్యాం ప్లంజుపూల్‌కు సమీపంలోకి చేరుకోని క్షేత్రస్థాయిలో ఆధ్యయనం చేసారు. శ్రీశైలం డ్యాంకు పడిన ప్లంజుపుల్ గుంతపై గత మాసంలో డ్యాం సేప్టి బృందం ఎన్.డి.ఎస్.ఏ చైర్మన్ అనిల్‌జైన్(న్యూడిల్లి)వారు శ్రీశైలం డ్యాం సిఈ కబిర్‌బాషా నేత్రుత్వంలో క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. ఈ క్రమంలోనే శ్రీశైలం డ్యాంకు పొంచిఉన్నా ప్రమాదం, ఏర్పడిన ప్లంజుపుల్ గుంతపై ఆధ్యయనం చేస్తున్న అధికారులు పలు నివేదికలను ప్రభుత్వంకు అందజేయడం జరిగింది. డ్యాంకు నిపుణులు సూచించిన మేరకు మరమత్తు పనులను చేపట్టేందుకు ఇప్పటికే ఏపి ప్రభుత్వం జాతీయ డ్యాం సేప్టి అధారిటీ హెచ్చరికలతో శ్రీశైలం రక్షణ పనులకు టెండర్ల ఉత్తరు ్వలు జారి చేస్తూ రూ.25.65 కోట్ల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులను జారి చేయడం జరిగింది.



## యోగ దినోత్సవాన్ని ఘనంగా.. నిర్వహించాలి

**: మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర క్యాంపెయిన్ నిర్వహణ**

**: మే 21 న జిల్లా స్థాయిలో యోగా దినోత్సవం సూచిక గా కర్టెన్ రైజర్ ..: జిల్లా కలెక్టర్**





**కర్నూలు, మే 20, ప్రభాతవార్త :** జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం, మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించనున్న యోగాంధ్ర క్యాంపెయిన్ ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని, అందుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్, అడిషనల్ ఎస్పీ ని ఆదేశించారు. జూన్ 21 న యోగా దినోత్సవం సందర్భంగా మే 21 వ తేది నుండి జూన్ 21 వ తేది వరకు యోగాంధ్ర క్యాంపెయిన్ కార్యక్రమాలను నిర్వహించాల న్నారు.. అందులో భాగంగా మే 21 వ తేదీన జిల్లా స్థాయిలో కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్, డిఎంహెచ్వోను ఆదేశించారు..

యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా యోగా శిక్షకులకు శిక్షణ, ప్రజల్లో అవగాహన ముఖ్యాంశాలుగా ఉన్నాయన్నారు. శిక్షణ కోసం మండలానికి ఒక ట్రైనర్ ఆఫ్ ట్రైనర్ లను, అర్బన్ లో 4 వార్డులకు కలిపి ఒక ట్రైనర్ ఆఫ్ ట్రైనర్ లను గుర్తించి, జాబితాను సాయంత్రానికి ఇవ్వాలని కలెక్టర్ డీఎస్డిఓ ను ఆదేశించారు.. మే 21 నుండి 27 వరకు గుర్తించిన ట్రైనర్ ఆఫ్ ట్రైనర్ లకు జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాల న్నారు.. మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్ లకు మే 28 నుండి జూన్ 3 వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాల న్నారు.. జిల్లా స్థాయిలో ప్రజలకు యోగా పై అవగాహన కల్పించేందుకు గాను మే 27 వ తేది ర్యాలీ లను నిర్వహించాలన్నారు.. జూన్ 2వ తేదీన, రంగోలి పోటీలు నిర్వహించాలని కలెక్టర్ డిఆర్డిఏ, మెప్మా పిడి లను ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డిఎమ్హెచ్ఓ డా. శాంతి కళ, డిఆర్డిఏ పిడి రమణా రెడ్డి, మెప్మా పిడి నాగశివ లీల, రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి ఎం అవినాష్ శెట్టి, జిల్లా యోగా సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు..

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న.. ఏపి హైకోర్టు న్యాయమూర్తి



**శ్రీశైలంప్రాజెక్టు, మే20, ప్రభాతవార్త** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను మంగళవారంనాడు ఏపి హైకోర్టు న్యాయమూర్తి వెంకట జ్యోతిర్మయి ప్రతాప్ వారు కుటుంబ సమేతంగా శ్రీశైలం మల్లన్న దర్శనార్థం శ్రీశైలంకు చేరుకున్నారు. వారికి ఆలయ రాజగోపురం వద్ద ఈఓ ఎం.శ్రీనివాసరావు, ఆలయ ఆదికారులు, అర్చకస్వా ములు సాదర స్వాగతం పలికారు. అనంతరం శ్రీస్వామి అమ్మవార్ల ఉభయదేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా, అర్చకస్వాములు తీర్థప్రసాదములు అందజేసారు. తదుపరి ఆలయ అధికారులు శ్రీస్వామివారి శేషవస్త్రములతో సత్కరించి, లడ్డు ప్రసాదములను అందజేసారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంతో భహుకరించారు.



## శ్రీ ఉమా మహేశ్వర్లను దర్శించుకున్న మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి



**బనగానపల్లె, మే 20, ప్రభాతవార్త:** ఎర్రమల్ల కొండల్లో వెలసిన శ్రీయాంగ ఉమా మహేశ్వర్లను రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ మంగళవారం దరి ్శంచుకున్నారు. వారు ఆలయానికి చేరుకోగానే ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీఉమామహేశ్వర్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో యాగంటిపల్లె ఉప సర్పంచ్ బండి మౌలిశ్వర్‌రెడ్డి, పాత పాడు సర్పంచ్ బెడదల మహేశ్వర్‌రెడ్డి భరతుడు, సంగు శంకేశ్వర్‌రెడ్డి, మల్లేష్‌రెడి , రామశేఖర్, ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణశర్మ, లోక్‌నాథ్ శర్మ, దేవేంద్ర శర్మ, చిన్న, ప్రవీణ్ శర్మ, ఆలయ సిబ్బంది ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమఠం హుండీ ఆదాయం రూ.3.79 కోట్లు



**మంత్రాలయం, మే 20, ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో మే నెలకు గాను రూ.3,79,10,455 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ వెంకటేష్‌జోషి మంగళవారం విలేకరులకు తెలిపారు. 28 రోజులకు గాను ఈ హుండీ ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఇందులో బంగారం 74 గ్రాములు, వెండి 1830 గ్రా.లు భక్తులు కానుకలరూపంలో సమరి ్పంచినట్లు వెల్లడించారు. ఈ హుండీ ఆదాయాన్ని శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు.

## వంకను ఆర్‌అండ్‌బి రోడ్డుకు మరల్చిన రైతు

**- కోతకు గురవుతున్న 16వ బ్లాకు ఉపకాలువ**

**- దిగువ ఆయకట్టుకు నీరందని వైనం**



**రుద్రవరం, మే 20, ప్రభాతవార్త** మండలపరిధిలోని యల్లావత్తుల నుంచి బీరవోలు ఆర్‌అండ్‌బి రహదారి మధ్యలో ఒక రైతు తన పొలంలోని వంకను రెండు గ్రామాల మధ్య ఆర్‌అండ్‌బి రహదారి ప్రక్కకు మరల్చారు. ఈ క్రమంలో తెలుగుగంగ 16వ బ్లాకు ఉపకాలువకు గండికొట్టి పైపులు వేసి వాగునీరును కాలువలోనికి పారించడంతో వర్షాకాలంలో, తెలుగుగంగ నీరు పారుతున్నసమయంలో నీటి ఉధృతికి ఉపకాలువ కోతకు గురయ్యే అవకాశముంది. కాల్వ క్రింద పంటపొలాలను సాగుచేసుకుంటున్న రైతులు ఆ కాల్వకట్టతెగుతుండటంతో సరైన సమయంలో పంటపొలాలకు నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి వంకను మరల్చిన రైతుపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## ఎస్‌సి, ఎస్‌టి హత్యాచారకేసులను సత్వరమే పరిష్కరించండి

**- జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**



**నంద్యాల, మే 20, ప్రభాతవార్త ప్రతినిధి** ఎస్‌సి, ఎస్‌టి హత్యాచారకేసులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి హత్యాచారకేసుల వివరాలను ఎప్పటికప్పుడు విచారించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టరు సంబంధిత అధికారులను ఆదేశించారు. కేసు వివరాలతో కూడిన నివేదికను వారంరోజులకు ముందుగానే డివిఎంసి సభ్యులు అందజేయాలని సాంఘికసంక్షేమఅధికారిని కలెక్టరు ఆదేశించారు. ఏప్రిల్ 2022 నుంచి మార్చి 2025వరకు 287మందిపై ఎఫ్ఐఆర్ నమోదు కాగా 471మంది బాధితులకు సంబంధించి రూ.6.27కోట్లు పంపిణీ చేశామన్నారు. ఇంకా ఏప్రిల్ 2025 నుంచి మే 2025వరకు 15మందిపై ఎఫ్ఐఆర్ నమోదు కాగా 31మంది బాధితులకు రూ.45.62లక్షలు పంపిణీ చేశామన్నారు. మిగతా కేసులకు సంబంధించి ఇంకా రూ.1.73కోట్లకు సంబంధించిన ప్రతిపాదనలు పంపామన్నారు. అందుకు సంబంధించిన నగదు విడుదల అయిన వెంటనే బాధితులకు పరిహారం అందజేస్తామన్నారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లేవనెత్తిన అంశాలు, గ్రామాల్లో స్మశానవాటికల ఏర్పాటుపై సంబంధిత ఆర్‌డిఓలు, అధికారులు దృష్టిపెట్టాలనా ్నరు. ప్రస్తుతం ఉపాధిహామీపనుల్లో స్మశానవాటికలలో సదుపాయాలు కల్పించడానికి రూ.5లక్షల నుంచి 8లక్షల వరకు అందిస్తున్నామన్నారు. సంబంధిత నిధులతో క్రీమిటోరియం, తదితర సౌకర్యాలు ఏర్పాటుచేసుకునే అవకాశముంటుందన్నారు. ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పిడిని కలెక్టరు ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ ఖాళీల వివరాలను తెప్పించుకోవాలని సాంఘికసంక్షేమశాఖ అధికారిని కలెక్టరు ఆదేశించారు. . సఫాయికర్మాచారులకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టరు తెలిపారు. ఈ సమావేశంలో జాయింటుకలెక్టరు విష్ణుచరణ్, సాంఘికసంక్షేమ అధికారి చింతామణి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాలనాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్‌బాబు, రమేష్‌నాయక్, వెంకటేష్‌నాయక్, మురళి, నంద్యాల ఎఎస్‌పి మందజవాలి . ఆల్ఫోన్స్, నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్‌డిఓలు విశ్వనాథ్, నరసింహులు, అరుణజ్యోతి, ఐటిడిఏ పిఓ వెంకటశివప్రసాద్, అదనపు మున్సిపల్ కమీషననర్ దాస్, డిఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం బలగం -ఎం.పి

**- కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన అండగ ఉంటా -జిల్లా అధ్యక్షుడు**

**- నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిలు కృషి చేస్తా- వీరభద్రగౌడ్**





**ఆలూరు, మే 20, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం బలగమని వారి త్యాగాలు మరువలేనివని నిరంతరం వారికి పార్టీ అండగా ఉంటుందని కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి అన్నారు. మంగళవారం ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్ ఆధ్వర ంలో పట్టణంలోని ఇబ్రహీం పంక్షన్ హాలులో జరిగిన మహానాడు కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సందర్భంగా ఎం.పి. జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతు దేశంలో ఏపార్టీకి లేనంతగా టిడిపి కార్యకర్తలు, అలాగే సభ్యత్వాలు ఉన్నాయని, గత ప్రభుత్వ హాయాంలో దోపిడీలు, అరాచకాలతో ప్రజలు విసుగుచెందారని ఫలితంగా వైసిపిని ఘోరంగా ఓడించారని ఇందులో కార్యకర్తల కృషి ఎంతో ఉందన్నారు. పార్టీలో కష్టపడి పని చేసే వారికి పదవులు వెతుకుంటు వస్తాయన్నారు. అనంతరం పార్టీ ఇన్‌చార్జ్ వీరభద్రగౌడు మాట్లాడుతు కార్యకర్తలకు 24 గంటలు అందుబాటులో ఉంటున్నానని, అధిష్టానం అండదండలతో నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గత పాలకులు ఎమ్మెల్యేలుగా పని చేసి అందిన కాడికి దోచుకున్నారే తప్ప ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు. టిడిపి కార్యకర్తలమని చెప్పుకుంటూనే పార్టీకి వెన్నుపోటు పొడియిన ధుర్మార్గులను ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తేలేద న్నారు. పార్టీ సిద్దాంతాలు, నిర్ణయాలను గౌరవించి వాటికి కట్టుబడి పనిచేసేవారికి ఏ సమస్య వచ్చిన నేను అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన నాయకులు, రఘు ప్రసాద్‌రెడ్డి, కిష్టప్ప కన్వీనర్లు అశోక్‌యాదవ్, తిప్పయ్య, సర్పంచులు, వార్డు మెంబర్లు, బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్‌చార్జీలు, మాజీ ఎంపిటిసిలు, మాజీ జడ్పీటిసిలు, భారీ సంఖ్యలో కార్యకర్ _లు పాల్గొన్నారు.

## అలా వచ్చామా.... ఇలా వెళ్లామా..!

**: సమావేశాలంటే నిర్లక్ష్య ధోరణితో ప్రజాప్రతినిధులు**


**నంద్యాల టౌన్, 20 మే, ప్రభాతవార్త:** మండల సర్వసభ్య సమావేశాల్లో ప్రజాసమస్యలను వినిపించాల్సిన ప్రజాప్రతినిధులు అలా వచ్చామా... ఇలా వెళ్లామా.. ! అన్న నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తూ అసలు గ్రామాల్లో సమస్యలే లేవనట్టుగా ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారు. ప్రజల తరుపున గళాన్ని వినిపించాల్సిన ప్రజాప్రతినిధులు తూతూ మంత్రంగా హాజరవుతున్నారు. నంద్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులు మాత్రం నామమాత్రంగా హాజరవ్వగా సమావేశానికి అన్ని శాఖల అధికారులు మాత్రం ఫుల్‌గా హాజరయ్యారు. మూడునెలలకొకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజల తరుపున సమస్యలను బలంగా వినిపించి అధికారుల ద్వారా పరిష్కార మార్గాన్ని చూపాల్సి ఉండగా తమకేమి పట్టనట్లుగా మొక్కుబడిగా వచ్చి పోతున్నారు. సమావేశానికి హాజరైన సర్పంచులు, ఎంపీటీసీలు సమావేశంలో ఎలాంటి సమస్యలను లేవనెత్తకుండా అధికారులు చెప్పిన సమాచారంతోనే మిన్నకుండిపోతున్నారు. సమావేశంలో ఎలాంటి సమస్యను లేవనెత్తినా ఎలాంటి ప్రయోజనం ఉండదనుకుంటున్నారో లేక మరే ఇతర కారణమో గాని అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఏవో చిన్నపాటి సమస్యలను మాత్రం లేవనెత్తి అధికారులు ఇచ్చిన సమాధానంతోనే సరిపుచ్చుకుంటున్నారు.



## పదోన్నతులు సరే..

**: విబాగాల కేటాయింపులమాటేంటి...?**

**: ఈ లోగుట్టు.. వీడేదేన్నడు మల్లన్న...?**



**శ్రీశైలంప్రాజెక్టు, మే20, ప్రబాతవార్త** శ్రీశైల మల్లన్న చెంత అంత లోగుట్టేనా..? ఈ అంతర్గత అంతర్మధనం వీడేదన్నడు మల్లన్న..? శ్రీశైలక్షేత్రంలో పదోన్నతులు మాత్రం ఇస్తున్నారే కాని..ఆయా విభాగాల సీట్లు మాత్రం కేటాయింపులు జరపకపోవడంలో ఆంతర్యం ఏమిటన్నది క్షేత్ర ఉధ్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది. ఎందుకు నీరిక్షణ, ఏమిటి పరిక్ష, విభాగాల కేటాయింపుల్లో ఇంకా ఎవరి ఆదేశాలు ఏమైన అవసరమా...? ఏమిటి మేదో మధనం...? క్షేత్రపాలనాధికారి ఆలోచన అంతు చిక్కని వైనంలా మారిందని ఉధ్యోగుల్లో గుసుగుసలు వినబడుచున్నాయి. పేరుకు మాత్రమే ప్రమోషన్లు తదుపరి తమకు ఎ విభాగంలో విధులు నిర్వర్తించాలో కేటాయింపులు చేయకపోవడంతో ఉద్యోగులు అయేమయంలో ప్రమోషన్లు ఇవ్వకమునుపు సీట్లలోనే విధులు నిర్వర్తిస్తు ఉండడం గమనార్హం. శ్రీశైలక్షేత్రపాలనంటే ఇంతే ఉంటుందా స్వామి...? అన్నట్లుగా ఉండడంపై విమర్శలు ఊపందుకుంటున్నాయి. ప్రమోషన్లు ఇచ్చి అమలుకు అలస్యమేందుకుఅన్నది ప్రశ్నర్థాకంగా మారింది. ఏమైన తెరవేనుక మతలాబులు ఏమైన జరుగుతున్నాయా..? అన్న సందేహాలు ఉధ్యోగుల్లో ఉత్పన్న మవుతున్నాయి. మల్లన్న నీచెంత ఉధ్యోగుల పదోన్నతుల నిరిక్షణ నీవైన తెల్చుస్వామి...? అంటున్నారు ఉధ్యోగులు. శ్రీశైలక్షేత్రంలో రమారమా ఐదు నెలల క్రిందట దేవస్థానంలో అర్హత కలిగిన ఉధ్యోగులకు పదోన్నతులు కల్పించారు క్షేత్రపాలనాధికారి ఎం.శ్రీనివాసరావు. ఈ నేపధ్యాంలోనే ప్రమోషన్లు పొందిన ఉధ్యోగుల్లో అనందం పెల్లుబీకింది. ఇక ఏముంది ఉన్న భాధ్యత నుండి మరి పై భాధ్యత తీసుకోని ఉధ్యోగ విధులు నిర్వర్తించు దాము అనుకుంటే అది కాస్త నిరాశగానే మిగిలింది. గత డిసెంబర్ మాసంలో సహాయ కార్యనిర్వహణాధికారులుగా ఇద్దరికి, పర్యవేక్షకులుగా తోమ్మిది మందికి, సీనీయర్ అసిస్టేంట్లుగా ఏనిమిది మందికి దాదాపు 19 మందికి ప్రమోషన్ల ఇచ్చినప్పటికి అయా విభాగాలకు విధుల కేటాయింపులు మాత్రం జరుగలేదు. వీరికి విధుల కేటాయింలో అంతర్యం ఏందుకు జరుగుతుందో క్షేత్రంలో అంతుచిక్కని ప్రశ్నగా మారింది. దీని వెనుక ఆటంకాలు ఏమున్నాయి...? ఆచరణలో ఆలస్యం ఎందుకు...? క్షేత్రపాలనాధికారికి ఏమైన రాజాకీయ ఒత్తిళ్లు ఏమైన ఉన్నాయా...? ప్రమోషన్ల అమలుతీరు ఆలస్యం అయ్యేకొద్ది పలు అనుమానాలకు దారితీస్తున్నాయి. ఏ ఒత్తిళ్లు క్షేత్రపాలనాధికారికి లేనప్పుడు ప్రమోషన్లు ఇచ్చిన పాలనాధికారి అయా విభాగాల కేటాయింపుల్లో జాప్యంమెందుకు చేస్తున్నారు...? ఈ ప్రశ్నలన్నింటికి ఆ శ్రీశైల మల్లన్ననే నిగ్గు తెల్చాల్సిందేనా...? ఏది ఏమైనప్పటికి ప్రమోషన్లు ఇచ్చిన ఉధ్యోగులకు త్వరితగతీన సీట్ల కేటాయింపులు జరిపితే బాగుంటుందని పలువురు ఉధ్యోగుల కొరుతున్నారు.

# చాలా ఏళ్ళు ఉన్న సమస్యల పరిష్కరించాలి.

**ఆదోని మే 20 ప్రభాతవార్త :** ఆదోని నియోజకవర్గం లో మంగళవారం నిర్వహించిన మినీ మహానాడు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు అబ్జర్వర్ అయినటువంటి ధర్మవరం సుబ్బారెడ్డి కి ఆదోని నియోజకవర్గం లో చాలా ఏళ్లుగా పరిష్కరించబడని తీవ్రమైన సమస్యలను తీర్చాల్సిందిగా తీర్మానం చేసి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కడపలో ఈనెల 27,28,29 తేదీలలో జరుగు మహానాడుకు తీర్మానం కాపీని పంపడం జరిగింది ఆదోని మున్సిపాలిటీ పరిధిలో చాలా సంవత్సరాలనుండి పెండింగ్ లో ఉన్న మాస్టర్ ప్లాన్ అమలు లో భాగంగా రోడ్ల విస్తరణ పూర్తి చేయాలి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు స్థలం కేటాయించి స్వంత భవనం నిర్మించాలి. మైనారిటీ ల కొరకు పూర్తి అయిన నేటికీ ప్రారంభం కాని మైనారిటీ ఐటిఐ కాలేజీకి, అవసరమైన టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది ని కేటాయించి ప్రారంభించాలి. మైనారిటీ ల కొరకు పూర్తి అయిన నేటికీ ప్రారంభం కాని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ గర్ల్స్, అవసరమైన టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది ని కేటాయించి ప్రారంభించాలి. మైనారిటీ ల కొరకు పూర్తి అయిన నేటికీ ప్రారంభం కాని ఉర్దూ జూనియర్ కాలేజీ లకు అవసరమైన టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది ని కేటాయించి ప్రారంభించాలి. మైనారిటీ షాది ఖానా కొరకు 2018 లో 2.20కోట్లు మంజూరు అందులో కోటి రూపాయాలు యం పి ఫండ్స్ ఖర్చు చేయడమైనది మిగిలిన నిధులు కేటాయించి నిర్మాణము పూర్తి చేయాలి తాగు నీటి అవసరాల కొరకు అదనపు యస్ యస్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలి నిరుద్యోగుల ఉపాధి కొరకు స్కిల్



డెవలప్మెంట్ కేంద్రం ఆదోని లో ఏర్పాటు చేయాలి చిన్న రైతులకు పాడి పశువుల ను, గొర్రెల, కోళ్ల యూనిట్లను సబ్సిడీ పై అందించాలి వృత్తి పని వారికి పనిముట్లను సబ్సిడీ పై ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో యువ నాయకులు భూపాల్ చౌదరి మారుతి నాయుడు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి మండల పార్టీ అధ్యక్షుడు బసవరాజు మరియు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు తో కలసి తీర్మానం కాపీ నీ కేంద్ర పార్టీ కార్యాలయానికి పంపడం జరిగింది

# మంత్రి లోకేష్ చొరవతో ఏరూరురోడ్డుకు కొలతలు

: రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని మంత్రిని కోరిన మహేష్

: స్పందించిన మంత్రి : సంబంధిత అధికారులు కొలతలు





**చిప్పగిరి, మే, 20, ప్రభాతవార్త :** చిప్పగిరి మండలంలోని ఏరూరు గ్రామానికి చెందిన రోడ్డు గుంతల మయంగా మరి రాకపోకలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏరూరు గ్రామ తెలుగుదేశం నాయకుడు కోనంకి మహేష్ మంత్రి నారా లోకేష్ ను కోరడంతో స్పందించిన మంత్రి సంబంధిత అధికారులను కొలతలకు ఆదేశించారు. ఈనెల 16వ తారీఖున అనంతపురం జిల్లా గుత్తి పర్యటనలో భాగంగా వచ్చిన మంత్రి లోకేష్ కు మహేష్ రోడ్డు నిర్మించాలని వినతిపత్రం అందించారు. దీంతో స్పందించిన అధికారులు మంగళవారం చిప్పగిరి మండలంలోని ఏరూరు గ్రామ తారు రోడ్డు పరిశీలించి కొలతలు నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో టిడిపి నాయకుడు కోనంకిమహేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు అధికారులు పనిచేస్తున్నట్లు ఆశా భావం వ్యక్తం చేశారు. మంత్రి ఆదేశాల మేరకు త్వరలో తారు రోడ్డు నిర్మాణాలు చేపడతారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే అభివృద్ధి సాధ్యమని కోనంకి మహేష్ కొనియాడారు.

# పెద్దమ్మతల్లి మొక్కుబడి కార్యక్రమానికి హాజరైన భార్గవరామ్



**రుద్రవరం, మే 20, ప్రభాతవార్త**

రుద్రవరం మండలం యల్లావత్తుల గ్రామానికి చెందిన టిడిపి నాయకులు చంద్రమోహన్ ఆహ్వానం మేరకు సీనియర్ తెలుగుదేశం నాయకులు భార్గవరామ్ యల్లావత్తులలో నిర్వహించిన పెద్దమ్మతల్లి మొక్కుబడి కార్యక్రమానికి మంగళవారం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ చంద్రమోహన్, టిడిపి సీనియర్ నాయకులు యర్రంప్రతాపరెడ్డి, కొత్తూరు డా. భూమానరసింహారెడ్డి, జంగావెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీకాంత్‌యాదవ్, అల్లాడిచంద్రశేఖర్, రామనాథ్‌రెడ్డి, రాజుయాదవ్, చంద్ర, శ్రీనివాసులుయాదవ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనా న్నరు.

# మినీ మహానాడును జయప్రదం చేయండి

– జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు



**వెల్దుర్తి,మే20,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి తెదేపా కార్యాలయంలో ఈనెల21న బుధవారం నిర్వహించే మినీ మహానాడును జయప్రదం చేయాలని జిల్లా తెదేపా నాయకులు యం.సుబ్బరాయుడు పిలుపునిచ్చారు.స్థానిక తెదేపా కార్యాలయంలో మంగళవారం ఆయన మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,రాష్ట్ర కమిటీ సభ్యులు అమర్‌నాథ్‌గౌడ్,మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్,నాయకులతో కలిసి ఆయన పాత్రికేయులతో మాట్లాడారు.పత్తికొండ నియోజకవర్గంలోని 5 మండలాలలోని నాయకులు,కార్యకర్తలు,బూత్‌కమిటీ సభ్యులు,వెల్దుర్తి మండలంలోని పార్టీ నాయకులు,కార్యకర్తలు మినీ మహానాడు కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమానికి పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు,కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షులు తిక్కారెడ్డి,పార్టీ ప్రముఖులు ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,రాష్ట్ర కమిటీ సభ్యులు అమర్‌నాథ్‌గౌడ్,మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్,నాయకులు రామచంద్రుడు ,బజారు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిల అభయాంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే బుడ్డా



**బండిఆత్మకూరు, మే 20, ప్రభాతవార్తః** మండలంలోని పెద్దదేవులాపురం గ్రామంలో ఏకశిల ఆభయాంజనేయస్వామిని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి దర్శించుకున్నారు. ముందుగా టిడిపి మండల అధ్యక్షులు లాయర్ కృష్ణారెడ్డి ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ఏకశిల ఆభయాంజనేయసా ్వమి ఆలయంలో నేటి ప్రారంభమైన వివిధ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో మంగళవారం ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు స్వామివారికి వివిధ పూజలు చేసి తీర్థప్రసాదాలు ఎమ్మెల్యేకు అందజేశారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకు జ్ఞాపిక అందజేశారు. ఈకార్యక్రమంలో సాయిబాబా రెడ్డి, కోడూరు సుబ్బారెడ్డి, మోక్షేశ్వర్‌రెడ్డి, చీకటి వెంకటేశ్వర్లు, భూమా బైరెడ్డి, బాలనాగిరెడ్డి, అన్నెపోగు సుబ్బరాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాది హామి కూలీలకు పనిముట్లు ఇవ్వాలి

– ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం

**వెలుగోడు, మే 20, ప్రభాతవార్తః**

వెలుగోడు మండలం జాతీయ గ్రామీణ ఉపాధి హామి కూలీల సమస్యలు పరిష్కరించాలని జిల్లా సహాయకార్యదర్శి నరసింహానాయక్ ఉపాధి కూలీలతో కలిసి మంగళవారం ఎంపీడిఓ వినతిపత్రం సమర్పించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామిచట్టం వచ్చి 25 సంవత ్సరాలు అయినా నేటికి ఉపాధి కూలీలకు పనిముట్లు ఇవ్వడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. ఉపాధి హామి పనులు చేస్తు మరణించిన కూలీలకు కేంద్ర ప్రభుత్వం, రా ష్ట్ర ప్రభుత్వం కలిసి ఎక్స్‌గ్రేషియా రూ.25 లక్షలు చెల్లించాలన్నారు. ఉపాధి పనులు నిర్వహించే ప్రదేశాల్లో టెంట్‌లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచి నీళ్ల, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లకు వేతం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. మేటీలకు పారితోషికం ఒక్కొక్కరిపై రూ.5లు ఇవ్వాలన్నారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రోజువారి వేతం రూ.600లు ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధి కూలీలు, నూర్జ, రాములమ్మ, లక్ష్మీ, చెన్నమ్మ, కరుణమ్మ, లక్ష్మణ్, రమేష్ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గంజాయి వల్ల ఆరోగ్యం, ఆర్థికం దుర్భరం అవుతుంది

– కుటుంబ జీవితం ఆర్థికంగా ఇబ్బందికి గురవుతారు



**కర్నూలు అర్బన్ మే 20, ప్రభాతవార్తః**

అంతరాష్ట్ర ఎగుమతి, దిగుమతి చేయుచున్న డ్రైవర్లతో కర్నూలు వ్యవసాయ మారె ్కట్ యార్డులో ఈగల్ ఐజి అకే రవికృష్ణ అదేశాల మేరకు మార్కెట్‌యార్డులో పనిచేయుటకు జిల్లా నలుమూలల నుండి వచ్చిన కూలీలతో ఈగల్ ఎస్ఐ కె సుజన్ కుమార్ మార్కెట్‌యార్డు సెలెక్షన్‌గ్రేడ్ కార్యదర్శి ఆర్ జయలక్ష్మీ,కె శెషగిరి శెట్టి, టీజీ గ్రూప్ ఆధ ర్యంలో డ్రగ్స్ మీద అవగాహన సదసు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కూలీల జీవితంలో గంజాయి వల్ల వచ్చే ప్రభావం గురించి గంజాయి పండించినా, అమ్మినా, రవాణా చేసినా చట్టప్రకారం చాల కఠినమైన శిక్షలు ఉన్నాయని తెలియజేశారు. దీని వల్ల మన పిల్లల చదువు, కుటుంబానికి భవిష్యత్తు లేకుండా పోతుంది. అందుకే ఈ వ్యసనాల నుంచి దూరంగా ఉండాలని గంజాయి దుష్ప్రభావాల వల్ల ఆరోగ్యం క్షీణించి ప్రాణ నష్టం గురించి వివరించారు. వచ్చిన కూలీలతో అలాగే డ్రైవర్లతో నేను ఎటువంటి డ్రగ్స్ ను వాడను నా కుటుంబం కోసం నేను ఆరోగ్యంగా ఉండేందుకు నిర్ణయం తీసుకుంటున్నానని కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్య క్రమంలో కె వెంకటేశ్వర్లు, మార్కెట్‌యార్డు అసిస్టెంట్ సెక్రటరీ ఈగల్ సిబ్బంది వై ఎలిషా, పర్వాత్, రమేష్, డ్రైవర్లు, రైతులు పాల్గొన్నారు.

# కౌలురైతులు కూడ రుణసదుపాయం పొందవచ్చు

**చాగలమర్రి, మే 20, ప్రభాతవార్త**



కౌలురైతులు కూడ పంటలబీమా రుణసదుపాయం వంటి సౌకర్యాలు పొందవచ్చునని మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ పేర్కొన్నారు.మంగళవారం ఆయన మండలంలోని కదిరిపురం, కొలుములపేట, మద్దూరు గ్రామాల్లో కౌలురైతులకు పంట సాగు హక్కు పత్రాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ కౌలు కార్డుల ఆవశ్యకత, వాటిని పొందడం వల్ల ప్రభుత్వం నుంచి లభించే పథకాల గురించి వివరించారు. కౌలుకార్డులు పొందిన రైతులు సాగుచేస్తున్న పంటలకు ఏవైనా ప్రకృతివైపరీత్యాలు సంభవించినప్పుడు పంటనష్టపరిహారం, పంటలబీమా, బ్యాంకు ద్వారా రుణసదుపాయం పొందవచ్చునన్నారు. అలాగే భూమిలేని కౌలుదారులకు అన్నదాతసుఖీభవ, పిఎంకిసాన్, పథకం కూడ పొందే అవకాశముందన్నారు. కౌలుకార్డుల కొరకు కౌలురైతు ఆధార్, భూయజమాని ఆధార్, పొలంపాసుపుస్తకం తీసుకుని విఆర్ఓ ద్వారా దరఖాస్తు చేసుకుని పొందవచ్చునన్నారు. కౌలుకార్డుల కాల వ్యవధి 11నెలలు మాత్రమే కావడంతో భూయజమానులకు ఎటువంటి సందేహాలు, అపోహాలు అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# వేణుగోపాలస్వామి ఆలయ భూములు కౌలుకు బహిరంగవేలం



**రుద్రవరం, మే 20, ప్రభాతవార్త**

మండలపరిధిలోని బీరవోలు గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవస్థానానికి సంబంధించిన భూముల బహిరంగవేలం పాటలను దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ హరిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వహణాధికారి రామాంజనేయశర్మ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేణుగోపాలస్వామి భూముల కౌలుకు నిర్వహించిన బహిరంగవేలం పాటల్లో గత ఏడాది రూ.2,83,000రాగా ఈ ఏడాది రూ.3,10,000 ఆదాయం వచ్చిందన్నారు. గత ఏడాది కంటె ఈ ఏడాది రూ.27వేల ఆదాయం పెరిగిందన్నారు.వేణుగోపాలస్వామి నూతన గుడినిర్మాణానికి రూ.50లక్షలు ప్రభుత్వం మంజూరుచేసిందన్నారు. ఈ విషయాన్ని ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ దృష్టికి తీసుకువెళ్లామన్నారు.స్పందించిన ఎంఎల్ఏ త్వరలో గుడినిర్మాణ పనులు చేపడతామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీరవోలు గ్రామ మాజీ సర్పంచులు లక్ష్మీకాంత్‌యాదవ్, రామనరసింహయాదవ్, మాజీ ఆలయ ఛైర్మన్ పుల్లారెడ్డి, కౌలు వేలంపాటదారులు, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# 21న వెల్దుర్తిలో జరిగే మహానాడుకు తరలిరండి

**తుగ్గలి,మే 20,ప్రభాతవార్త:**

ఈ నెల 21న పత్తికొండ నియోజకవర్గంలోని వెల్దుర్తి లోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ ఆధ్వర ంలో జరిగే మిని మహానాడు కార్యక్రమానికి టిడిపి నాయకులు,కార్యకర్తలు, ఎన్.టి.ఆర్. అభిమానులు, కెఈ కుటుంబం అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు పిలుపు నిచ్చారు.

# కార్మీకులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు




**పత్తికొండ,మే 20,ప్రభాతవార్త:**

కార్మీకులకు వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటున్నాయని ఏఐటియుసి, సిఐటియు ఆధ్వర ంలో పత్తికొండలో మంగళవారం భారీ ర్యాలీ చేసి స్తానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా ఏఐటియుసి జిలా డిప్యూటి జనరల్ సెక్రటరీ ఎన్.కృష్ణయ్య, సిఐటియు జిలాల నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతు కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కార్మీకులకుఉ వరగా ఉన్నటువంటి 44చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మీకులకు శాపంగా మారిందని,అదే విధంగా కేంద్ర ప్రభుత్వం అసంఘిటిత రంగంలో పనిచేస్తున్న కార్మీకులక గౌరవ వేతన ఇవ్వాలని, గుర్తిపు కార్డులు ఇవ్వాలని,టో కార్మకులకు, బజార్ హామాలీలకు మరియు భవన నిర్మాణ కార్మీకులకు సంక్షేమ బోర్డును సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఏఐటియుసి నాయకులు గండు బాష, చంద్రశేఖర్,నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగాకలశ పూజలు..



**పాణ్యం ఏప్రిల్ 20.ప్రభాతవార్త :** కొత్తూరు గ్రామంలో వెలిసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు మంగళవారం ఘనంగా కలశ పూజలు జరిగినట్లు ఆలయ అధికారి రామకృష్ణ తెలిపారు ఈ సందర్భంగా ఆలయ అధికారి మాట్లాడుతూ స్వామివారికి 108 లీటర్ల పాలాభిషేకం రాజగోపురం కలశములకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ పరిధిల గుండవేద వాయిద్యాలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించడం జరిగిందన్నారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చెక్కభజన సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో అర్చకులు నారాయణ శర్మ సురేష్ శర్మ ఆలయ అధికారులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

**గోనెగండ్ల,మే,20,ప్రభాతవార్త**



దోమలు,ఈగలు ప్రభల కుండా ఉండేందుకు గాను వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఆదోని డివిజినల్ మలేరియా అధికారి సాయిబాబా తెలిపారు.అందులో బాగంగా మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని కేజీబీవీ పాఠశాల,బీసీ బాలికల హస్టల్‌లో దోమలు,ఈగలు ప్రభల కుండా వాటి గుడ్లు లేకుండా చేసేందుకు గాను మండల వైద్యఆరోగ ్యశాఖ సిబ్బంది మలేరియా అధికారి సాయిబాబా ఆధ్వర్యంలో ఈగలు,దోమలు మందును పిచికారి చేశారు.ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ సెలవులు పూర్తి గానే విద్యార్థులు వచ్చి హస్టల్స్‌లో ఉంటారు.కావున వారికి దోమల బెడద లేకుండా ఉండేందుకు గాను దోమల మందును పిచికారి చేయిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యఆరోగ్యశాఖ హనుమంతు,సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

**గోనెగండ్ల,మే,20,ప్రభాతవార్త**



మండల కేంద్రమైన గోనెగండ్ల గ్రామ శివార్లలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయాల పాలయ్యారు.అయ్యకొండ గ్రామానికి చెందిన రంగస్వామి అనే వ్యక్తి తన గ్రామం నుంచి గోనెగండ్లకు తన ద్విచక్రవాహనం లో గోనెగండ్లకు వస్తుండగా ఆదే సమాయంలో గోనెగండ్ల నుంచి గంజహళ్ళి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనం పై గంజహళ్లికి బయలు దేరారు.అయితే రెండు ద్విచక్రవాహనాలు వేగంగా వచ్చి గోనెగండ్ల గ్రామ శివార్లలో ఢీ కొన్నాయి.దీంతో రంగస్వామి అనే వ్యక్తికి తీవ్రగాయాలు కాగా గంజహళ్లి కి చెందిన ఇద్దరి వ్యక్తులకు స్వల్పగాయాలయ్యాయి.రంగస్వామి ని చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ఆసుపత్రికి తీసుకువెళ్లారు.

# కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను అమలు చేయాలి

– సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.డి.అంజిబాబు డిమాండ్




**ఆదోనిలీగల్, మే20, ప్రభాతవార్త;**

కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను అమలు చేయాలని, కనీస వేతనాలను అందించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.డి.అంజిబాబు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్‌బాబు, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు వెంకప్ప డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆదోని పట్టణంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ పాఠశాల నుంచి భీమాస్ సర్కిల్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక చట్టాలను రద్దు చేసి కొత్త లేబర్ కోడ్‌లను తీసుకురావడంతో కార్మికులకు నష్టం కలుగుతుందన్నారు. కార్మికులందరికీ కనీస వేతనం చట్టం ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలన్నారు. నేడు దేశవ్యాప్తంగా నిరసన ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు లింగన్న, గోపాల్, వెంకన్న, లక్ష్మన్న, తిప్పన్న, కల్లుబావి రాజు, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

# హెడ్‌కానిస్టేబుల్ కుటుంబానికి పరామర్శ

**కొత్తపల్లె, మే 20, ప్రభాతవార్తః** గుండెపోటుతో మరణించిన హెడ్‌కానిస్టేబుల్ లింగస్వామి కుటుంబాన్ని నంద్యాల పోలీస్ కంట్రోల్ రూం సిఐ బిఆర్ కృష్ణయ్య,ఆత ్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డిలు మంగళవారం ఎస్ఐ జయశేఖర్‌తో కలిసి ఎం లింగాపురం గ్రామంలో పరామర్శించారు. లింగాపురం గ్రామానికిచెందిన లింగస్వామి (54)అనే వ్యక్తి నంద్యాల పోలీస్ కంట్రోల్‌రూరంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన మంగళవారం చాతిలో నొప్పిరావడంతో అక్కడికక్కడే కుప్పకూలి గుండెపోటుతో మరణించాడని అన్నారు. ఉన్నతాధికారుల అదేశాల మేరకు ఆయన మృతదేహాన్ని స్వంత గ్రామమైన లింగాపురం తరలించామన్నారు. పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కుటుంబానికి ఆర్థికసాయంగా, ప్రభుత ్వ సహాయంగా రూ.50 వేలు పోలీస్ సంఘం తరుపున ఆయన భార్య సుహాషినికి అందించామన్నారు. నేడు అధికార లాంఛనాలతో ఆయన మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



# లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలి

– నిరసన తెలిపిన కేంద్రకార్మికసంఘాలు, రైతు, వ్యవసాయకార్మికసంఘాలు




**కల్లూరు, మే 20, ప్రభాతవార్త ;** దేశవ్యాప్తంగా లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని, పండించిన పంటలకు కనీసమద్దతు ధర చట్టం, జాతీయగ్రామీణ ఉపాధిహామీపథకానికి నిధులు కేటాయించాలని కోరుతూ కేంద్రకార్మిక సంఘాలు, రైతు వ్యవసాయకార్మికసంఘాలు మంగళవారం నిరసన వ్యక్తం చేశాయి. ఇందులో భాగంగా కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్ నుంచి కలెక్టరు కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన జరిపారు. ఈ కార్యక్రమాన్ని ఎఐటియుసి నగరకార్యదర్శి జి.చంద్రశేఖర్, సిఐటియు ఓల్డ్‌టౌన్ కార్యదర్శి విజయ్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి లలితమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి మునెమ్మలు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్‌కోడ్‌ల వలన ఉద్యోగ భద్రత కరువైందన్నారు. ఎనిమిదిగంటల పనివిధానం, సమ్మెహక్కును కోల్పోయే పరిస్థితి నెలకొన్నందున తక్షణమే లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండుచేశారు. ప్రభుత్వ సంక్షేమపథకాల్లో పనిచేసే స్కీంవర్కర్ల శ్రమను గౌరవవేతనం పేరుతో దోచుకుంటున్నారన్నారు. తక్షణమే ఆశ, అంగన్‌వాడీ, మధ్యాహ్నభోజనకార్మికులు, స్కూల్ ఆయాలను స్కీంవర్కర్లుగా గుర్తించాలన్నారు. కార్మిక చట్టాలప్రకారం కనీసవేతనం పిఎఫ్, ఈఎస్ఐ. సమానపనికి సమానవేతనం, గ్రాట్యుటీ అమలు చేయాలని వారు ప్రభుతాన్ని డిమాండుచేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాక్రిష్ణ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వరంగసంస్థల ప్రవేటీ కరణ పేరుతో దేశసంపదను కార్పొరేటర్లకు అప్పజెప్పాలని ప్రయత్నిస్తున్నదన్నారు. తక్షణమే ప్రభుత్వరంగ సంస్థలను ప్రభుత్వరంగంలోనే కొనసాగించాలని డిమాండుచేశారు. కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి కాంట్రాక్టు కార్మికులకు కనీసవేతనం రూ.26వేలు అమలు చేయలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘటితరంగంలో ఉన్న ఆటో హమాలి, వ్యవసాయ కార్మికులకు సమగ్రసంక్షేమ చట్టాన్ని తీసుకురావాలన్నారు. కేంద్రబడ్జెట్‌లో మూడు శాతం నిధులు కేటాయించాలని డిమాండు చేశారు. రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం మాట్లాడుతూ ప్రధాని నల్లచట్టాలను రద్దుచేస్తానని, స్వామినాథన్ సిఫారసులు అమలుచేస్తానని, రైతులు పండించిన పంటలకు కనీసమద్దతు ధర చట్టాన్ని చేస్తామని చెప్పి మాటతప్పారని విమర్శించారు. వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ పేదరిక నిర్మూలన కొరకు చేపట్టిన జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పి.సుంకన్న, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు సురేష్‌నాయక్, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, మహేష్, ఆశవర్కర్ల యూనియన్ నాయకురాలు రామాజావి, రేణుక, రాము, నాగరాజు, రైతు జిల్లా సహాయకార్యదర్శి దంబోలాశ్రీనివాసరావు, రబియా, సిఐటియు నగర నాయకులు నరసింహులు, సాయిబాబా, అబ్దుల్లా, ప్రభాకర్, హుస్సేన్, రాధాక్రిష్ణ, రవి, మహమ్మద్, కృష్ణ, సుధాకరప్ప, ఐఎఫ్‌టు నాయకులు మధు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలు, రైతాంగ సమస్యలు పరిష్కరించాలి



**కొత్తపల్లె, మే 20, ప్రభాతవార్తః** జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు వేతనాలు సక్రమంగా లేక పనుల వద్ద కనీస సౌకర్యాలు ఇబ్బందులు పడుతున్నారు. మరో పక్క రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారు. ఉపాధి కూలీల సమస్యలను రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని ముసలిమడుగు, పెద్ద గుమ్మడాపురం, శివపురం గ్రామ సచివాలయాల ముందు నిరసన తెలియజేసి వినతిపత్రాలు ఇచ్చారు. ఈసందర్భంగా ఏపీవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు, రైతు సంఘం నాయకులు ఎన్ సంజీవరాయుడు, దాసులు మాట్లాడుతూ ఉపాధి హామికి కేంద్ర నిధులు తగ్గించి తూట్టు పొడుస్తుందని పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేవని కూలీలకు ఇచ్చే సమ్మర్ అలవెన్స్‌లు వాటర్ అలవెన్స్‌లు మెట్ల పారితోషికం ఇవ్వడం లేదని పనులకు తగిన వేతనాలు సక్రమంగా రావడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో రైతులకు మద్దతుగా చట్టం తెస్తామని చేసిన వాగ్దానం మరిచిపోయిందన్నారు. రైతులు పంటలకు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోయి అప్పులపాలవుతున్నారన్నారు. వారిని అదుకునేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. రైతులకు ఉపాధి కూలీలను అదుకునేందుకు ప్రతి కుటుంబానికి 200 రోజులు పని కల్పించి రోజు వేతం రూ.600లు ఇవ్వాలన్నారు. రైతుల పంటకు మద్దతు ధర చట్టాన్ని పార్లమెంటులో చేయాలని అన్నదాత సుకీభవ రూ.20 వేలు వెంటనే ఇవ్వాలని రైతులు వ్యవసాయ కూలీలు కౌలు రైతుల అప్పులన్నింటిని రద్దుచేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పంచాయితీ కార్యదర్శులకు అందజేశారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దాసు, వెంకటేశ్వరగౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ జాతీయ ఉపాధి హామిచట్టం కోసం పోరాడతాం




**కర్నూలు హాస్పిటల్, మే 20, ప్రభాతవార్తః** దేశంలో 60 శాతం ఉన్న యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా భగత్‌సింగ్ ఉపాధి చట్టం కోసం ఎఐవైఎఫ్ భవిష్యత్తు పోరాటాలకు 17వ జాతీయ మహాసభలు తీర్మానం చేయడం జరిగిందని ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు విలేఖరుల సమావేశం తెలిపారు. మంగళవారం స్థానిక సిఆర్ భవన్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో తిరుపతిలో జరిగిన ఏఐవైఎఫ్ 17వ జాతీయమహాసభల తీర్మాణాలు భవిష్యత్తు ఉద్యమ కార్యచరణపై కె శ్రీనివాసులు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో యువత ప్రధానంగా నిరుద్యోగ సమస్య ఎదుర్కొంటుందని ఉద్యోగ ఉపాధి కల్పించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసే పనిలో ఉన్నారు తప్పా యువత గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదని కావున యువత ఉపాధి హక్కుల కోసం సమరశీల పోరాటానికి ఏఐవైఎఫ్ జాతీయ సభలు పిలుపులివ్వడం జరిగిందని అదేవిధంగా ఏపీకి విభజన హామిల భాగమైన కడప స్టీల్ ప్లాంట్ పరిశ్రమల ఏర్పాటు కోసం, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ అపాలని ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్‌ఎస్‌ఎస్ విధానాలను అమలు, సమాజంలో విభజన కొనసాగిస్తు రాష్ట్రాలకు, రాష్ట్రాలకు మతానికి మధ్య చిచ్చుపెడుతుందని అయితే భారత దేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉందని అన్నిమతాల మధ్య సోదరభావం ఉందని ఈభావాన్ని మరింత పెంపొందించేందుకు ఏఐవైఎఫ్ కృషిచేస్తుందన్నారు. ఈసమావేశంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, బీసన్న, నగర అఫీస్ బేరర్స్ చంటి, కృష్ణ, శ్రీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించే పంటలకు మద్దతు ధరలకై పార్లమెంటులో చట్టం చేయాలి



**పాములపాడు (రూరల్), మే 20, ప్రభాతవార్తః** రైతులు పండించే అన్నిరకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా పార్లమెంటులో చట్టం చేయాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో పాములపాడు సచివాలయ ఉద్యోగులకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రైతు సంఘం నాయకులు కోట్ల నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఈసంవత్సరం రైతులు తీవ్రంగా నష్టపోయారని పండించి పంటలకు ప్రభుత్వాలు గిట్టుబాటు దర కల్పించలేదన్నారు. మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారని అలాగే పొగాకు రైతులు నష్టపోయారన్నారు. ప్రభుత్వం కొన్ని పంటలకు మాత్రమే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారని అవి కూడ రైతులు ధాన్యాన్ని ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకున్నాక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారన్నారు. దేశానికి రైతులు వెన్నముక అని పాలకులు చుస్తున్నారే తప్ప రైతులు పడే కష్టాలు, నష్టపోతే అదుకునే పరిస్థితి లేదు. రైతులు అప్పులపాలయి ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితి నేటికి కొనసాగుతుందన్నారు. ప్రభుత్వాలు రైతులకు పూర్తిగా మద్దతుగా నిలిచి వ్యవసాయానికి ప్రొత్సాహం ఇవ్వాలన్నారు. కౌలు రైతులకు చట్టం తేవాలన్నారు రైతుల రుణాలు మాఫీ చేసి అన్నదాత సుఖీభవ వెంటనే అమలు చేయాలన్నారు. అన్నిరకాల పంటలకు మద్దతు ధర కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులుపెద్ద సుబ్బారెడ్డి, గాండ్ల సురేష్, కురువ శ్రీనివాసులు, సామన్న తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**మంత్రాలయం, మే 20, ప్రభాతవార్త:** కార్మికులకు గుదిబండగా మారనున్న లేబర్‌కోడ్‌లను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిఐటియు నాయకులు జయరాజు అన్నారు. మంగళవారం మంత్రాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్ అమలైతే కార్మికులు కట్టు బానిసలుగా మారే ప్రమాదం ఉందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరకల్పించాలని డిమాండ్ చేశారు. రూ.2 లక్షల వరకు పంట ఋణాలను రద్దు చేయాలని కోరారు. ఉపాధి హామీ పనులకు నిధులను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్ సిఐటియు మండల కార్యదర్శి భీమేశ్వరి, వీరేష్, ఆంధ్రయ్య, అంజి, ప్రాణేష్, రాజు అధిక సంఖ్యలో అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## తేదేపా ప్రధానకార్యదర్శిగా నాగేళ్ల సురేష్ ఏంపిక

**శ్రీశైలంప్రాజెక్టు, మే20, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా శ్రీశైలం నియేజకవర్గం, శ్రీశైలం మండలం తెలుగుదేశం పార్టి మండల ప్రధానకార్యదర్శిగా నాగేళ్ల సురేష్‌ను, ఆధ్యక్షులుగా ఉండవల్లి శ్రీనివాసరెడ్డిని శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మేల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి ఎంపిక చేయడం జరిగిందని శ్రీశైలం మండలం ప్రచార కార్యదర్శి గాదం మల్లేష్ మంగళవారంనాడు తెలిపారు. కాగా ఆత్మకూరులో సోమవారం జరిగిన మిని మహానాడులో వారి పేర్లను ప్రకటించడం జరిగిందని వివరించారు. అదే విధంగా వీరి ఏంపిక శ్రీశైలం మండలంలోని ప్రజల సంక్షేమం, మండల ఆబివృద్ధికి ఎంతోగానో ఉపయేగపడుతుందని, రెట్టింపు ఉత్సహంతో పనిచేస్తారని చెప్పారు. వీరి ఎంపికను నంద్యాల కేసి కేనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, తేదేపా శ్రీశైలం ఇన్‌చార్జ్ నాయకులు యుగంధర్‌రెడ్డి, మండల నాయకులు ఉమామహేశ్వరరావు, సుబాన్ తదితరులు అబినందించారు.



## గ్రంధాలయాలు విజ్ఞాన బాండగారాలు

**కొత్తపల్లె, మే 20, ప్రభాతవార్తః** మంచి పుస్తకం వంద మంది మిత్రులతో సమానమని గ్రంధాలయాలు విజ్ఞాన బాండగారా లని కొత్తపల్లె గ్రంధాలయ అధికారి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన స్థానిక గ్రంధాలయంలో వేసవి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందరబ్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పుస్తక పఠనం అలవర్చుకోవాలని విద్యార్థులు విలైనంతలో గ్రంధాలయానికి రావాలని ఇక్కడ దొరికే పుస్తకాలు చదవడం వల్ల జ్ఞాన సంపద దొరుకుతుందని ప్రతిరోజు పుస్తక పఠనం చేయడం వల్ల జ్ఞాపకశక్తి పెంపొందడమే కాక ప్రజ్ఞాశక్తి వస్తుందని ప్రతి రోజు సమయం వృధాచేసుకోకుండా గ్రంధాలయానికి కొంత సమయం కేటాయించి పుస్తకాలు చదువుకునే అలవాటు చేసుకోవాలన్నారు.




## ప్రకాశం పంతులు విగ్రహానికి జరిగిన అవమానాన్ని ఖండిస్తున్నాం

**కర్నూలు విద్య, మే 20, ప్రభాతవార్తః** నెల్లూరు నగరంలో ప్రకాశం పంతులు వర్ధంతి సందరబ్బంగా ఆయన విగ్రహానికి జరిగిన అవమాన్ని ఖండిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు పేర్కొన్నారు. ఈసందరబ్బంగా ఆయన మాట్లాడుతూ వర్ధంతిరోజు అక్కడ నివాళ్లు అర్పించడానికి వెళ్లిన బ్రహ్మణ సంక్షేమ నాయకులకు అక్కడ జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేయకపోగా అక్కడ అసాంఘీక కార్యకలాపాలు జరగడాన్ని రామరాజు ఖండించారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా యంత్రాగాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీ దేశాయ్ కృష్ణమూర్తి, ఎం కే నాగరాజు, జిల్లా అధ్యక్షులు వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సభ్యుల సమస్యలన్నింటిని పరిస్కారిస్తాం

– యంపిపి మండల సర్వసభ్య సమావేశము



**కోవెలకుంట్ల, మే 20, ప్రభాతవార్త:** మండల ప్రాదేశిక, సర్పంచులు లేవనెత్తిన సమస్యలన్నింటిని త్వరలోనే పరిస్కరిస్తామని యంపిపి భీమిరెడ్డి రమాదేవి చెప్పారు. మంగళవారము కోవెలకుంట్ల అర్‌బికె సెంటరు నందు మండల సర్వసభ్యసమావేశము యంపిపి భీమిరెడ్డి రమాదేవి అధ్యక్షతన ఉదయం 11గంటలకు నిర్వహించారు. ఈసందర్భముగా యంపిడిఓ వరప్రసాదరావు అజెండా ప్రకారము శాఖల వారిగా పనితీరు వివరించాలని కోరారు. ఈసందర్భముగా పశుసంవర్ధక శాఖ అదికారి కృష్ణకుమారు శాఖ తరుపున ప్రభుత్వం అంద చేస్తున్న పథకాలను వివరించారు. అనంతరము ఐసిడియస్ సూపరువైజరు తమ శాఖల వల్ల కలుగుతున్న ప్రయోజనాలు వివరించారు అనంతరము వ్యవసాయ అదికారి నిరంజన్ మాట్లాడుతూప్రతి రసాయన ఎరువులను తగ్గించి రసాయనేతరపద్దతులతో వ్యవసాయం చేయాలని చెప్పారు. పంచాయితీ రాజ్ఎఈ చెంచయ్య మాట్లాడుతూ మండలంలో వివిద అబివృద్ది కార్యాక్రమాలు జరుగుతున్నాయని ముఖ్యంగ మండల పరిషత్ భనవము రూ కోటి 50లక్షలతో నిర్మాణము చేస్తున్నామని చెప్పారు. అర్‌అండ్ బి ఎఈ మాట్లాడుతూ మండలంలో 300కిలో మీటర్లలో రోడ్డు ఉందని చాలా చోట్ల మరమ్మత్తు చేశామని చెప్పారు. వల్లంపాడు వద్ద వంతెన నిర్మాణము చేస్తున్నామని చెప్పారు. అలాగే కోవెలకుంట్ల అళ్లగడ్డ రస్తాలో వంతెన నిర్మాణమునకు ప్రతి పాదనలు పంపామని చెప్పారు. అలాగే కోవెలకుంట్ల నుండి లింగాల వరకు రోడ్డును వేయడానికి రూ 5కోట్లు మంజూరు అయిందని త్వరలోనే టెండరు ప్రక్రియ జరుగుతుందని చెప్పారు. రెవెన్యు విషయంపై చర్చకు రాగా తహశీలుదారు ప్రవన్‌కుమారరెడ్డి వివరిస్తుండగా మండల కోఅప్షన్ సభ్యులు దిల్కుభాష కలుగ చేసుకుని వైసిపి ప్రభుత్వంలో ఇచ్చిన ఇల్ల పట్టానలు రద్దు చేశారు ఎలా అంటు ప్రశ్నించారు. ఇంకా రద్దు చేయలేదని ఏ పట్టా ఏ పొజిషన్‌లో ఉన్నదని రిపోర్టు పంపామని చెప్పారు. వాటిని రద్దు చేస్తే పేదల పరిస్థితి ఏమిటిని ప్రశ్నించారు. వారు స్థలాన్ని సద్వినియోగ పరుచుకోక పోతే దానిని రద్దు చేస్తామని తిరిగి పేదలకు ప్రభుత్వం అనుమతితో పంపిణీ చేస్తామన్నారు. అనంతరము యంపిపి మాట్లాడుతూ సభలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను అన్నింటిని త్వరలో పరిస్కరిస్తామన్నారు.

## ఉపాధికూలీలు పస్తులు

– పట్టించుకోని అధికారులు – వ్యాకాస



**పగిడ్యాల, మే 20, ప్రభాతవార్త:** ఉపాధికూలీలకు 8వారాలు నుండి ఉపాధిబిల్లులు రాక పస్తులు ఉంటున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనీ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.పక్కీం సాహెబ్ అవేదన వ్యక్తం చేశారు. పగిడ్యాల మండలం లక్ష్మాపురంలో మంగళవారం సచివాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పక్కీర్‌సాహెబ్ మాట్లాడుతూ ఉపాధికూలీలకు ప్రతివారం వేతనాలు ఇవ్వాల్సి ఉండగా 8వారాలు కావస్తున్నా ఎవ్వరిని అడిగినా ఢిల్లీనుండి డబ్బులు రాలేదంటూ చెపుతున్నారన్నారు. ప్రత్యేక నిధులు తగ్గించడం వల్ల జాబ్‌కార్డులు పనిదినాలు తగ్గిస్తున్నారనీ, కూలీలు చేసే పనితగ్గించి కాంట్రాక్టర్ల రాజకీయ నాయకులు జేబులు నింపే పనులకు సిమెంట్ రోడ్డుభవనాలకు డబ్బులుఇస్తూ ఉపాధికూలీల కడుపులు కొడుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రెండు లక్షలకోట్లు కెటాయించాలనీ ,100రోజులు చేసిన వారికి అధనంగా పనికల్పించాలన్నారు. రూ.600లు ఇవ్వాలనీ సమ్మర్ అలవెన్స్ మంచినీళ్ల పనిముట్లు, టెంట్లు ప్లే స్లీప్పులుమేట్లకు రూ. 5లు పారితోషికం ఇవ్వాలన్నారు. ప్రమాదంలో మృతిచెందిన వారికి రూ. 25లక్షలు ఇవ్వాలనీ, క్షేత్రస్థాయి సిబ్బందిపై రాజకీయ వేదింపులు అరికట్టాలన్నారు. దొంగ మాస్టర్లు రద్దుచేయాలన్నారు. తక్షణమే అధికారులు స్పందించి 8వారాల పెండింగ్ బిల్లులు మంజూరు చేసి పస్తులుగా ఉన్న వారికి కడుపు నింపాలన్నారు. లేనిపక్షంలో వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామనీ హెచ్చరించారు. అనంతరం అగ్రికల్చర్ జి.వసంతకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సునీల్, నాగన్న, జయమ్మ, రాధమ్మ, మరియమ్మ, జయరాజు, స్వాములు, ముళ్ళభాషా, వలి, జయమ్మ, అరుణమ్మ, రత్నమ్మ, రాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలి

– పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్



**హాలహర్వి, మే 20, ప్రభాతవార్త;** భూ రీ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని అర్ధగేరి గ్రామంలో రీ సర్వేను ఆయన పరిశీలించారు. రైతుల పొలం రికార్డులు, పొలం హద్దులు తదితర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రీ సర్వేను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, వంక పోరంబోకు భూములు గుర్తించాలని సూచించారు. రీ సర్వేలో రిజిస్ట్రేషన్ భూములు, ల్యాండ్ సీలింగ్ భూములు గుర్తించి పొలం హద్దులు సక్రమంగా చూపించాలని ఆదేశించారు. రైతులకు భూ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

**– కోతకు గురైన రోడ్డును పరిశీలించిన ఆర్డీఓ:** మండలంలోని చింతకుంట గ్రామ సమీపంలోని జాతీయ రహదారి కోతకు గురికావడంతో పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్ పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా రోడ్డు కోతకు గురయ్యిందన్నారు. రాకపోకలకు అంతరాయం కలగకుండా తాత్కాలిక వంతెన ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈయన వెంట మండల సర్వేయర్ మంజుల భార్గవి, ఆర్ఐ మహేష్, వీఆర్వోలు లింగప్ప, రాఘవేంద్రస్వామి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ అసిస్టెంట్లను శాఖలవారీగా రేషనలైజేషన్ చేయాలి

–సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ల యూనియన్ నాయకులు

**హాలహర్వి, మే20, ప్రభాతవార్త;** సచివాలయంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లను శాఖలవారీగా రేషనలైజేషన్ చేయాలని సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ల యూనియన్ నాయకులు బాషా, శరణ బసవలు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన రేషనలైజేషన్‌లో భాగంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లను రెండు సచివాలయాలకు ఒకరిని నియమిస్తే ఇంజనీరింగ్ అసిస్టెంట్లపై పనిభారం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవోఎంఎస్ 4ను రిలీజ్ చేయడంతో పాటు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లపై వందశాతం పనిభారం మోపితే ఎలా అని ప్రశ్నించారు. పని భారం ఎక్కువై మానసిక ఒత్తిడికి గురై అనారోగ్యాలకు గురవుతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావునా ప్రభుత్వం స్పందించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లను శాఖలవారీగా రేషనలైజేషన్ చేసి అర్హులైన ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## సమస్యల సాదన కొరకు పోరాటం చేస్తాం




**కోవెలకుంట్ల, మే 20, ప్రభాతవార్త:** వైద్య అరోగ్యసిబ్బంది సమస్యల సాదన కోసం నిరంతరము పోరాటము చేస్తామని ఎపి హంస వైద్య అరోగ్య అసోషియేషన్ జిల్లా అద్యక్షులు రఘుబాబు అన్నారు. మంగళవారము స్థానిక కమ్యునిటీహెల్త్ సెంటరు నందు కోవెలకుంట్ల తాలూక ఎపి హంస హెల్త్ అషియేషన్ సర్వసభ్య సమావేషము తాలూక అద్యక్షులు కె.పురుషోత్తమరెడ్డి, కార్యదర్శి విష్ణువర్ధన్, కోశాదికారి కృష్ణ అసోషియేషన్ ప్రసిడెంట్ పెద్దసంజన్న గౌరవ అద్యక్షులు సుదర్శణరెడ్డి అద్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎన్‌యంలు, సూపరువైజర్లు, యంపిహెచ్ మేల్, ఫిమేల్ ల్యాబ్ టెక్నిషన్‌లను సన్మానించారు. జిల్లా అద్యక్షులు మాట్లాడుతూ సిబ్బంది సమస్యల సాదన కోసం రాజీ లేని పోరాటము చేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సయ్యద్‌షఫీ, ఉపాద్యక్షులు సందీప్‌త్యాగరాజు జిల్లా పబ్లిసిటీ సెక్రటరీ నాగన్నలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కారించాలని ర్యాలీ



**నందికొట్కూరు, మే 20, ప్రభాతవార్త:** ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారం కోస మరియు కార్మికుల నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌ను రద్దు చేయాలని కోరుతు స్థానిక ఆర్టీసీ బస్టాండు నుండి మండల పరిషత్ కారాయలయం వరకు సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి ఎంపిడిఓ సుబ్రమణ్యంశర్మ, తహసిల్దార్ బి..శ్రీనువాసులకు వినతి పత్రాలను అందజేశారు. మంగళవారం టి.గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతు ఉపాధి హామీ చట్టానిన రద్దు చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని, వాటిలో భాగంగానే ఉపాధి కూలీలకు వారంలో చెల్లించాల్సిన బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో పెట్టి కాలయాపన చేస్తున్నాయని, ఉపాది పనుల వద్ద కనీస సౌకర్యాలు కల్పించక పోవడంతో ఉపాధి కూలీలు వడ దెబ్బకు గురై మృత్యువాత పడుతున్నారని ఆయన ఆంధోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు రూ.600లకు పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఉస్మాన్‌బాష, నాగన్న, బాబు, ఉపాది కర్మిక సంఘం నాయకులు, ఉపాది. కూలీలు పాల్గొన్నారు.

## చెంచులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**కొత్తపల్లె, మే20, ప్రభాతవార్తః** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని చెంచులు అర్థికంగా అభివృద్ధి చెందాలని ఐటిడిఏ పిఓ వెంకశివప్రసాద్ అన్నారు. ఆయన మంగళవారం శివపురం, చెంచు గూడెంలో జూట్ బ్యాగుల తయారి శిక్షణ తరగతులు ప్రారంభించారు. పదిరోజుల పాటు జూట్ బ్యాగుల తయారిపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆశ్రమ పాఠశాల అడ్మిషన్లపై చెంచు గిరిజనులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం గిరిజన పాఠశాలలో మెరుగైన వసతుల మధ్య నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక అధికారి గుండాల నాయక్, విద్యాశాఖాధికారి ధనుంజయ, ఐటిడిఏ ఏపీఓ రాజునాయక్, సిసి యూసుప్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరన్న తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## నంద్యాలలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



**నంద్యాల, మే 20, ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్ సింగ్‌రాణా ఆదేశాలమేరకు మంగళవారం తెల్లవారుఝామున నంద్యాల సబ్‌డివిజన్ ఎఎస్పి జావలిఆల్ఫోన్స్ సూచనలతో నంద్యాలలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిం చారు. నంద్యాలలోని బైటిపేటలో నందా ్యల వన్‌టౌన్ సిఐ సుధాకరరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు, క్యూఆర్‌టి సిబ్బంది బృందా లుగా ఏర్పడి కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వ హించారు. ఇందులో భాగంగా అనుమా నితుల ఇలు ్ల సోదాలు చేసి రౌడీషీటర్ల ఏదైనా నేరాలలో పాల్గొంటున్నారా అన్న అనుమానంతో వారి వేలిముద్రనలు మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ సుధాకరరెడ్డి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు బైటిపేటలో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. తనిఖీలు నిర్వహించి ధృవపత్రాలు లేని 10బైక్‌లు, రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నామన్నారు. అక్కడి ప్రజలతో సమావేశమై పత్రాలు లేని వాహనాలు కొను గోలు చేయవద్దని, తాకట్టు పెట్టుకోవడం, దొంగలించడం లాంటి పనులు చేయరాదని సూచించామన్నారు. గంజాయి రవాణా, విక్రయం వంటి నేరాలకు నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి రౌడీషీట్‌లు తెరిచి పిడియాక్టు పెడతామని హెచ్చరించారు. ప్రస్తుత సమాజంలో జరిగే నేరాలపై అప్రనమ్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరిగే నేరాలు, సైబర్ క్రైమ్ నేరాలు మొదలగు వాటిపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలియజేశారు. రాత్రి పదిగంటల తర్వాత రోడ్లపై అనవసరంగా తిరిగితే బైండోవర్ కేసులు పెడతామన్నారు. రౌడీషీటర్లు, అను మానితుల కదిలికలపై గట్టినిఘాఉంచి చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే కఠినచర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

## హామీలు అమలుపరచడంలో ప్రభుత్వం విఫలం

**– ఎమ్మెల్యే విరుపాక్షి**

**హాలహర్వి, మే20, ప్రభాతవార్త;**
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్య పెడుతు న్నారని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి టీడీపీ ప్రభుత్వాన్ని విమర్శించారు. మంగళవారం మండల పరిధిలోని కామినహాల్ గ్రామంలో మదగలమ్మ దేవర ఉత్స వాలకు హాజరయ్యారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే విరుపాక్షి కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను



మోసం చేసి అధికారంలోకి వచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా మరిచిపోయారన్నారు. టీడీపీ అధిక ారంలోకి వచ్చిన సంవత్స రం అవుతున్నా ఇంతవరకు ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. వైఎస్సార్సీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం తప్పా చేసిందేమీ లేదని ఆరోపించారు. తల్లికి వందనం, రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం తదితర హామీలను అమలు చేయకుండా ప్రజలను ప్రభుత్వం మభ్యపెట్టిందని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వం ప్రజల్లో పూర్తిగా విశ్వాసం కోల్పోయింద న్నారు. 2029 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈయన వెంట వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోనంకి జనార్ధననాయుడు, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు - విజయవాడ విమాన సర్వీసులు

**– మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, మే 20, ప్రభాతవార్తః**
కర్నూలు నుండి విజయవాడకు జూలై 2 నుండి విమాన సర్వీసులు ప్రారంభం అవుతున్నాయని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ప్రస్తుతానికి సోమవారం, బుధవారం, శు క్రవారం ఈ సర్వీసు నడుస్తుందన్నారు. త్వరలో ప్రతిరోజు విమాన సర్వీసు నడుపుతామని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు చెప్పినట్లు మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసు అందుబాటులోకి రావడం శుభపరి ణామం అన్నారు. ఓర్వకల్లు పారిశ్రామికాభివృద్ధిలో విమానసర్వీసు ఎంతో కీలకమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజారపు రాంమోహన్ నాయుడును పలుమార్లు కలిసి ఈ విషయాన్ని చర్చించినట్లు ఆయన గుర్తుచేశారు. అడిగిన వెంటనే దీనిపై స్పందించి విమానసర్వీసులు అందుబాటులోకి తెచ్చిన కేంద్ర మంత్రికి జిల్లా ప్రజలు తరుపున మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పత్రిక, మీడియా, సోషల్ మీడియా కన్వీనర్‌గా మంత్రి ఎన్‌ఎండి.ఫరూక్

**నంద్యాల, మే 20, ప్రభాతవార్త ప్రతినిధి**



కడపలో నిర్వహించే మహానాడు 2025 కమిటీలను టిడిపి జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మంగళ వారం మహానాడు కమిటీలను ప్రకటించారు. ఇందులో పత్రిక, మీడియా, సోషల్ మీడియా కమిటీ కన్వీనర్‌గా రాష్ట్రమంత్రి ఎన్‌ఎండి.ఫరూక్‌ను ప్రకటించారు.

## మహానాడులో మంత్రి బిసికి ప్రత్యేక బాధ్యతలు

**నంద్యాల, మే 20, ప్రభాతవార్త ప్రతినిధి**



కడపలో ఈనెల 27, 28, 29 తేదీల్లో జరుగనున్న తెలుగుదేశం పార్టీ ప్రతి ష్టాత్మక మహానాడు కార్యక్రమ కమిటీలో రాష్ట్రరోడ్లు భవనాలు, పెట్టు బడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి.జనార్ధనరెడ్డికి ప్రత్యేక బాధ్యతలు అప్పగిం చారు. సమన్వయ కమిటీ, జనసమీకరణ కమిటీ, భోజనాల ఏర్పాట్ల కన్వీనర్ కమిటీ, వసతి ఏర్పాట్ల కమిటీల బాధ్యతలను మంత్రి బిసికి అప్పగించారు.


## మహానాడు జనసమీకరణలో బిసి సత్తా చూపిస్తాం



**కోవెలకుంట్ల, మే 20,ప్రభాతవార్త**
కడపలో జరిగే మహానాడుకు జన సమీకరణ చేసి రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి సత్తా ఏమిటో చూపిస్తామని ఊర్దూ పాఠశాల విద్యాకమిటి చైర్మన్ షేక్ సాదిక్ అన్నారు. మంగళవారము రోడ్డు భవనాల శాఖ మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మహానాడు సభ సమన్వయ కమిటి, జనసమీకరణ, కమిటి, బోజనాలు ఏర్పట్లు కన్వినరు కమిటి వసతి ఏరా ్పట్లకు కమిటిలో స్థానము బిసికి కల్పించారు. రాష్ట్ర నాయకత్వము మా నాయకుడి చేయగలడనే నమ్మకముతో జన సమీకరణ, బాధ్యతలు అప్పగించింది. పార్టి ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి మా మంత్రి సత్తాను మహానాడులో చూపిస్తామని చెప్పారు.

## నేను సంపాదించింది ఏమీ లేదు : మాజీ ఎమ్మెల్యే మీనాక్షి

**: పార్టీ అంటే నాకు పిచ్చి.**
**: పండగ వాతావరణం లో మినీ మహానాడు**
**: అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు**



**ఆదోని మే 20 ప్రభాతవార్త.**
నేను రాజకీయాల్లో ఉన్నప్పుడు నుంచి ఇప్పటివరకు సంపాదించింది ఏమీలేదని కార్యకర్తలను వారి అభిమానాన్ని మాత్రమే సంపాదించాను తప్ప నేను సంపాదించింది అంటూ ఏమీ లేదని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు అన్నారు మంగళవారం పట్టణంలోని జెబీ గార్డెన్ నందు మినీ మహానాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే నాకు పిచ్చి అని ఎన్టీ రామారావు పార్టీ పెట్టినప్పుడు నుంచి కూడా తెలుగుదేశం పార్టీలోనే ఉన్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దగ్గర నా స్థానం వేరని కొందరు బయట వ్యక్తులు చెప్పుతున్న మాటలు నమ్మొద్దండని అన్నారు. పార్టీలో కష్టపడిన కార్యకర్తలు అందరికీ కూడా త్వరలోనే న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యేకు కొందరు రాంగ్ గైడెన్స్ ఇవ్వడం వలన ఇంత సమయం పట్టిందని త్వరలోనే అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. : జగన్ నెలలో జైలుకు కాయం కష్టం మాది...సుఖం నమీది కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్ర ప్ప జగన్ ఇంకో నెలలో జైలుకు పోవడం ఖాయమని కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రపున్నారు. వైసిపియాయంలో సంక్షేమం శూన్యం రెండు మూడు పథకాలు ప్రజలకు పెప్పర్మింట్ల అందిస్తూ జనాలను పిచ్చోళ్లను చేశారన్నారు. వైసీపీలో వైసిపి ఎమ్మెల్యేలు చేసిన అవినీతి జగన్ జైలుకు పంపుతుందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి రెండు సమానంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్నారని అన్నారు. ఆదోనిలో ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి ఎమ్మెల్యేను గెలిపిస్తే తీరా గెలిచిన తర్వాత కష్టం తమ్ముళ్లది సుఖం మాత్రం బిజెపి ది అన్నట్టుంది. అందరిని కూడా సమానంగా కలుపుకొని పోతే బాగుంటుందని అన్నారు. :ఎన్నికల తర్వాత మీనాక్షి నాయుడు ఎక్కడ. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి ఎన్నికల్లో అధిష్టానం కూటమి ప్రాంతంలో భాగంగా బిజెపి అభ్యర్థి పార్థసారథి ఎమ్మెల్యే టికెట్ కేటాయించింది. టికెట్ కేటాయించిన వ్యక్తి మీనాక్షి నాయుడు ని కలవకపోయినా కార్యకర్తలు అందరిని ఏకతాటిగా ఒకటిగా చేసి స్థానం కేటాయించిన వ్యక్తిని గెలిపించుకోవాలని తమ్ముళ్ల కష్టపడి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీనాక్షి నాయుడుకి గౌరవం ఎక్కడుందని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చౌదరి అన్నారు. కష్టపడిన కార్యకర్తలకు న్యాయం చేయాల్సిన బాధ్యత అధిష్టానదని అందుకోసం న్యాయం చేసినందుకు పోరాడుతామని అన్నారు కూటమి ప్రభుత్వంలో అందరూ కలిసిమెలిసి ఉంటేనే బలమని లేదంటే గత ఐదు ఏళ్ళుగా వైసిపి పాలన ఏ విధంగా కష్టపడ్డాము అందరు తెలిసిందని పార్టీని నమ్ముకుని ఆదాయం లేని కున్న ఆత్మ అభిమానంతో కార్యకర్తలు ఉన్నారని కార్యకర్తల న్యాయం జరిగేంతవరకు పోరాడుతామని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ ధర్మవరం సుబ్బారెడ్డి. టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు యువ నాయకులు సిద్ధార్థ నాయుడు మారుతి నాయుడు. టిడిపి నాయకులు బసాపురం రామస్వామి ఉమ్మి సలీమ్ వెంకటేష్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## శ్రీశైలం దేవస్థానం పలువురు ఉద్యోగులకు పదోన్నతులు



**శ్రీశైలంప్రాజెక్టు, మే20, ప్రభాతవార్త**
శ్రీశైలదేవస్థానంలో అయా కేడర్లలో విధులను నిర్వర్తిస్తున్న 09 మంది ఉద్యోగులకు మంగళవారంనాడు శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులను జారి చేయడం జరిగిందని శ్రీశైలదేవస్థానం ఎంప్లాయిస్ వెల్ఫర్ అసోషేషియన్ ఆధ్యక్షులు సుబ్బారెడ్డి తెలిపారు. ప్రమోషన్లు పొందిన వారిలో వి.వి.యస్ గణపతి డ్రైవర్ నుండి జూనియర్ అసిస్టేంట్‌గా, వి.లక్ష్మినారాయణ రికార్డు అసిస్టే ంటు నుండి జూనియర్ అసిస్టేంట్‌గా, ఎం.సావిత్రి రికార్డు అసిస్టేంట్ నంఉడి జూనియర్ అసిస్టేంట్‌గా, యం.పోలేశ్వరావు రికార్డ అసిస్టేంట్ నుండి జూనియర్ అసిస్టేంట్‌గా, టి.ఏడుకొండలు రికార్డు అసిస్టేంట్ నుండి జూనియర్ అసిస్టేంట్‌గా, సి.హెచ్.వర్ష రికార్డు అసిస్టే ంటు నుండి జూనియర్ అసిస్టేంట్‌గా, జె.యుగంధర్ రికార్డు అసిస్టేంట్ నుండి జూనియర్ అసిసే ్టంటుగా, జి.బాల కార్తిక్‌గౌడ్ రికార్డు అసిస్టేంట్ నుండి జూనియర్ అసిస్టేంట్‌గా, జి.మల్లికార్జున రికార్డు అసిస్టేంట్ నుండి జూనియర్ అసిస్టేంట్‌గా పదోన్నతులు పొందడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పదోన్నతులు కల్పించినందులకు గాను ఈఓ ఎం.శ్రీనివాసరావుకు, ఉద్యోగులందరి తరుపున ప్రత్యేక దన్యవాదములు తెలపడం జరుగుతుందని చెప్పారు.



## విత్తన కొనుగోలులో జాగ్రత్త...

**– లూజు విత్తనాలు కొనవద్దు.. ప్యాకింగ్ ఉన్నవి కొంటేనే మేలు**





**గోనెగండ్ల, మే, 20, ప్రభాతవార్త**
రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు. పంట సాగులో ముఖ్యంగా విత్తనాల కొనుగోళ్లలో నిమగ్నమయ్యారు. విత్తనాల కొనుగోలు విషయంలో రైతుకు తగిన జాగ్రత్తలు పాటించాలని ఎమ్మిగనూరు ఏ,డి,ఏ మహమ్మద్ ఖాద్రి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు లూజు విత్తనాలు అమ్మే దళారుల మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని అన్నారు. లూజు విత్తనాలు కాకుండా ప్యాకెట్లలో ఉన్నవే కొనుగోలు మేలని వారు తెలిపారు.

**– లూజు విత్తనాలైతే :** ప్యాకెట్లలో కాకుండా విడిగా కొనుగోలు చేసే విత్తనాల్లో నాణ్యత ఉండదు. ఈవిత్తనాల తయారీలో కంపెనీ వారి, ధృవీకరణ అధికారులు ప్రమేయం ఉండదు. లూజు విత్తనాల కొనుగోలు చేసిన సమయంలో ఎటువంటి బిల్లును ఇవ్వరు. ప్రాసెసింగ్, శుద్ధి ఇతర ప్రమాణాలు ఉండవు. ఈ విత్తనాలు విత్తినప్పుడు, పంట మధ్య కాలంలో పూత, కోత దశలో ఏమైనా నష్టాలు జరిగితే రైతులకు న్యాయం జరగదు. ఈ విత్తనాలు దళారులు రైతులను మోసం చేసే వారు మాత్రమే విక్రయిస్తారు.

**–కంపెనీ ప్యాకెట్లు అయితే :** కంపెనీల ద్వారా సీల్ ప్యాకెట్లలో అమ్మే విత్త నాలు పూర్తి నాన్యమైనవి అయి ఉంటాయి. ఈ విత్తనాలు తయారీలో వివిధ దశలలో కంపెనీ వారు, ధృవీకరణ అధికారులు పాల్గొంటారు. విత్తనాల కొనుగోలు చేసే సమయంలో బిల్లు తప్పకుండా ఇస్తారు. విత్తన తయారీ ప్రాసెసింగ్, శుద్ధి ఇతర నాణ్యత ప్రమాణాలు పాటిస్తారు. ఈ విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులకు బిల్లు ఇస్తారు. ఆ తర్వాత ఏమైనా నష్టం జరిగితే పరిహారం అందుకునే వీలుంటుంది. ఈ విత్తనాలకు ఖచ్చితంగా జన్యు నాణ్యత కూడా ఉంటుంది. ఈవిత్తనాలను వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్సు పొందిన డీలర్లు విక్రయిస్తారు. లైసెన్సు పొందిన డీలర్లు వద్దే ఖరీఫ్ లో పంట సాగు చేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారులు నుంచి లైసెన్సు పొందిన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలి. ఆ తర్వాత దుకాణాదారుల నుంచి తప్పక రశీదు తీసుకోవాలని తెలిపారు. పంట కాలం పూర్తియ్యే వరకు వాటిని భద్రంగా దాచి ఉంచాలని అన్నారు. గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తులు లూజు విత్తనాలు విక్రయించడానికి వస్తే కొనుగోలు చేయవద్దు .లూజు విత్తనాలు విక్రయించడానికి వచ్చిన వారి సమాచారాన్ని వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని కోరారు.

## ఉపాధి శ్రామికుల సంఖ్యను పెంచండి

**–జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**

**నంద్యాల, మే 20, ప్రభాతవార్త ప్రతినిధి**
గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద పనులు చేపట్టి ఉపాధిశ్రామికుల సంఖ్యను గణనీయంగా పెంచాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి క్షేత్రస్థాయి అధికారులు, ఎంపిడిఓలు, స్పెషల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్ట రేట్‌లో నుంచి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్షించారు. డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, హౌసింగ్ ఇఇ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు రాజకుమారి మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం నిర్దేశించిన పనులు చేపట్టి జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ప్రతిరోజు 1.25లక్షల మంది ఉపాధి శ్రామికులు హాజరయ్యేలా సంబంధత క్షేత్రస్థాయి అధికారులు కృషి చేయాలన్నారు. కొలతల ప్రకారం శ్రామికులతో పనులు చేయించి దినసరి సరాసరి రేటు గణనీయంగా పెంచేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో పనులు చేసేందుకు ఇది సరైన సమయమని రోజురోజుకు శ్రామికులను పెంచుకుంటూ పనిదినాల లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. నందికొట్కూరు, మిడుతూరు, బనగానపల్లె, బేతంచెర్ల మండలాల్లో యావరేజ్ రేటు రూ.262 కన్నా ఎక్కువగా రావడం లేదని, సరాసరి రేటు పెంచేందుకు క్షేత్రస్థాయి ఫీల్డ్‌అసిస్టెంట్లు శ్రద్ధతీసుకోవాలన్నారు. జిల్లాకు మంజూరుచేసిన ఫారంపాండ్లు, పశువుల నీటితొట్లు, గోకులంషెడ్లు, సోక్‌పిట్స్, తదితర పనులను నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తిచేయాలని కలెక్టరు ఆదేశించారు. 1000 ఎకరాలు పశుగ్రాస అభివృకి, 4వేల ఎకరాల పండ్లతోటల అభివృద్ధికి పనులు గుర్తించి పరిపాలనా మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టరు సంబంధిత అధికారులను ఆదేశించారు.

**గృహనిర్మాణాలను వేగవంతం చేయండి:**
రాష్ట్రవ్యాప్తంగా జూన్ 12న రాష్ట్రముఖ్యమంత్రి ఇళ్లను ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లాకు కేటాయించిన 9432 గృహాల లక్ష్యాన్ని ఇళ్లనిర్మాణాలను ఈనెలాఖరులోగా పూర్తిచేయాలని హౌసింగ్ ఇంజనీర్లు, ఎంపిడిఓలను కలెక్టరు ఆదేశించారు. కేటాయించిన లక్ష్యంలో ఇప్పటివరకు 2950 ఇళ్లు పూర్తిచేశారని, మిగిలిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తిచేసేందుకు పూర్తిస్థాయి శ్రద్ధపెట్టాలని సూచించారు. జూపాడుబంగ్లా, పాములపాడు, ఆళ్లగడ్డ, వెలుగోడు, శిరువెళ్ల, తదితర మండలాల్లో ఇళ్లనిర్మాణాల పురోగతి తక్కువగా ఉందని లబ్దిదారులో ్ల చైతన్యం కలిగించి ఇళ్లనిర్మాణాలను వేగవంతం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. రూఫ్‌స్థాయిలో 1782, రూఫ్ కాస్ట్ లో ఉన్న 583 గృహాలు వెంటనే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను కలెక్టరు ఆదేశించారు. అన్ని గృహాలకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వచ్చేనెల 10లోగా పూర్తిచేయాలని హౌసింగ్ ఇఇలను ఆమె ఆదేశించారు. అలాగే పిఎం జన్మాన్ క్రింద మంజూరైన 526 గృహాలను సెప్టెంబరు 30 నాటికి పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రప్రభుత్వం ఇళ్లనిర్మాణాలను పూర్తిచేయడానికి అదనంగా ఇస్తున్న ఆర్థికప్రోత్సాహన్ని ఎస్సి, బిసిలకు రూ.50వేలు, ఎస్టిలకు రూ.75వేలు, చెంచు పివిటిజిలకు రూ.లక్ష ఇచ్చే అంశాన్ని లబ్దిదారులకు వివరించి ఇళ్ల నిర్మాణాలను ప్రోత్సహించాలని కలెక్టరు తెలిపారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి

**-56, 57 సచివాలయాలను ఆకస్మిక తనిఖీచేసిన కమిషనర్**



**కర్నూలు మున్సిపల్, మే 20, ప్రభాతవార్తః**
సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అదేశించారు. మంగళవారం ఆయన బిక్యాంపు 56వ, ఆరోరనగర్ 57వ సచివాలయలను అకస్మికంగా తనిఖీచేశారు. 56వ సచివాలయంలో విఆర్వో, ప్లానింగ్ కార్యదర్శులు అందుబాటులో లేకపోవడం ఎక్కడికి వెళ్లారో మూమెంట్ రిజిష్టర్‌లో నమోదుచేయకపోవడంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వారికి షోకాజ్ నోటీసులు జారీచేయాలని అదేశించారు. ఈసందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ సచివాలయ కార్యదర్శులు జవాబుదారితనంతో పనిచేయాలని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సచివాలయానికి వచ్చే ప్రజలను పదే పదే తిప్పుకోకుండా వారి మెప్పు పొందేలా విధులు నిర్వహించాలన్నారు. ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్చాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి సచివాలయంలో పక్కాగా చేపట్టాలని సచివాలయాన్ని కూడ శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

## పైలెట్ ప్రాజెక్ట్ గ్రామాన్ని సందర్శించిన సబ్‌కలెక్టర్

**-రీ-సర్వే పనుల పర్యవేక్షణ**
**-పగడ్బందీగా చేయాలని ఆదేశాలు జారీ**



**మంత్రాలయం, మే 20, ప్రభాతవార్త:**
భూముల రీ-సర్వేకు మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామాన్ని ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ గ్రామంగా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇందులో భాగంగా గ్రామంలోని రైతులకు చెందిన భూములను రెవిన్యూ అధికారులు గతకొద్ది రోజులుగా రీ-సర్వే చేస్తున్నారు. ఈ రీ-సర్వే పనులను ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్



మంగళవారం పర్యవేక్షించారు. రైతుల పొలాల వద్దకు వెళ్ళి రీ-సర్వే పనులను పరిశీలించారు. గ్రామంలో ఎంతమంది రైతులు, ఎన్ని ఎకరముల పొలంవుంది, ఇప్పటివరకు ఎన్నిఎకరముల పొలం రీ-సర్వే పనులు పూర్తయ్యాయి తదితర వివరాలను తహశిల్దార్ సల్కాపురం రవిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు తనిఖీ చేశారు. సచివాలయాన్ని సందర్శించి ఉద్యోగుల పనితీరును గమనించారు. కావున ఎవరుకూడా రీ-సర్వే పనులపై నిర్లక్ష్యం వహించరాదన్నారు. పగడ్బందీగా రీ-సర్వే పనులు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పిజిఆర్ఎస్ సమస్యలను పరిష్కరి ంచాలని కోరారు. వీరివెంట డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీనివాసరాజు, మండల సర్వేయర్ అశోక్ విఆర్‌ఓలు ఆనందు, నరసప్ప, గ్రామ సర్వేయర్‌లు తిమ్మేష్, ఉరుకు ందా చారితదితరులు ఉన్నారు.

## ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించాలి

**– నంద్యాల జిల్లా ఫ్యాక్షన్ జోన్ సిఐ ప్రభాకరరెడ్డి**

**రుద్రవరం, మే 20, ప్రభాతవార్త**
మండలంలోని బీరవోలు గ్రామంలో నంద్యాల జిల్లా ఫ్యాక్షన్‌జోన్ సిఐ ప్రభాకరరెడ్డి ప్రజలు ప్రశాంతవాతావరణంలో జీవించాలని సూచించారు. ఈమేరకు ఆయన మంగళవారం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఫ్యాక్షన్ గ్రామాల్లో నివసించే ప్రజలు పాతగొడవలను మరచి అందరు ఒకరికొకరు స్నేహ స్వభావంతో కలిసిమెలిసి తమ జీవనాలను ప్రశాంతవాతావరణంలో సాగించాలన్నారు. ఎలాంటి గొడవలకు వెళ్లరాదన్నారు. గొడవల్లో తలదూర్చి కేసులో ్ల ఇరుక్కుని కోర్టుల చుట్టూ తిరుగుతూ జీవితాలను నాశనం చేసుకోవద్దని సిఐ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, రుద్రవరం ఎస్ఐ బాలన్న, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

